# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 26 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 297 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




అదనపు న్యాయమూర్తులుగా

## నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

2

కమిషన్ ముందుకు

## ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా

టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా

పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ చైర్మన్ ఘోష్



2

# లక్ష్యం దిశగా దేశం పయనం

### ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం

### విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం

### జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25 (నిఘా న్యూస్):** ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.

ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి

తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం

..మిగతా 2లో

## నిఘా నీడలో దేశ రాజధాని

కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు

15000 మంది పోలీసుల మోహరింపు

70 కంపెనీల పారామిలటరీ బలగాలు



2



పండగ వాతావరణంలో

# పథకాల ప్రారంభం

### మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత

### గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశాలు

**హైదరాబాద్ జనవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్ధిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు

..మిగతా 2లో

# భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట

### వైభవంగా నాగోబా జాతర

**ఆదిలాబాద్, జనవరి 25 (నిఘా న్యూస్):** ఆదివాసీల ఆరాధ్య దైవం, మెస్రం వంశీయుల కులదైవమైన కేస్లాపూర్ నాగోబా భక్తుల పూజలు అందుకొనున్నాడు. వారం రోజులపాటు భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట లాడనుంది. పుష్య

..మిగతా 2లో



భారత గణతంత్ర దినోత్సవ వేళ

# పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 25 (నిఘా న్యూస్):** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం

..మిగతా 2లో





ఢిల్లీలో పాగాకు

# బీజేపీ యత్నాలు

### వరుసగా మేనిఫెస్టోలు విడుదల

### మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

**న్యూఢిల్లీ, జనవరి 25 (నిఘా న్యూస్):** ఢిల్లీలో గెలుపే లక్ష్యంగా బిజెపి హామీలు గుప్పిస్తోంది. వరుసగా మేనిఫెస్టోలను విడుదల చేస్తోంది. ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బిజెపి తాజాగా మూడో మేనిఫెస్టోను విడుదల చేసింది. వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడో మ్యానిఫెస్టోని విడుదల చేశారు. ఈ మ్యానిఫెస్టోలో బిజెపి ఢిల్లీ ప్రజలకు పలు హామీలిచ్చింది. శరణార్థి కాలనీల్లోని ప్రజలకు యాజమాన్య హక్కులను కల్పించడం, దేశ రాజధానిలో 13 వేలు సీల్ చేసిన దుకాణాలను తిరిగి తెరవడం వంటి హామీలను బిజెపి ప్రకటించింది. మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ.. '17 వేలకు పైగా అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్టు మోడీజీ ప్రకటించారు. గతంలో ఈ కాలనీలకు నిర్మాణం, కొనుగోలు లేదా అమ్మకం కోసం అనుమతి లేదు. ఇప్పుడు ఈ కాలనీల్లో వారికి

..మిగతా 2లో

పునర్నిర్మాణం దిశగా

# ఏపీ పరుగులు

### విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు

అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం

దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు

మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే

హైదరాబాద్ అలాగే అభివృద్ధి చేశా

బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక


విధ్వంసం చేసిన వారే

ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు

విజయసాయి రాజీనామా

ఆ పార్టీ అంతర్గత వ్యవహారం

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివరణ





2

రాజ్యసభకు విజయసాయి

# రాజీనామా

ఆమోదించిన చైర్మన్ జగదీప్ ధన్కడ్

వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి

తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి

## కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి

కేసీఆర్‌తో పాటు నివాళి అర్పించిన కేటీఆర్, హరీష్ రావు తదితరులు



2

## రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



2



## కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

హైదరాబాద్ జనవరి 25 (నిఘా న్యూస్): ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు. ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ తరహా ప్రొటెక్షన్ వర్క్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. సీసీ బ్లాకులు దెబ్బతిన్న తర్వాత కన్సల్టెన్సీతో అధ్యయనం చేయించామని.. ఆ సిఫార్సులపై నీటి పారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. అన్నారం ఆనకట్టకు ఎలాంటి పగుళ్లు రాలేదని, ఒకసారి సీపేజీ సమస్య వస్తే వెంటనే గ్రౌటింగ్ చేసి అరికట్టినట్లు ఆఫ్కాన్స్ ప్రతినిధులు కమిషన్ ముందు తెలిపారు.

## కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి

హైదరాబాద్ జనవరి 25 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులు కూడా నివాళి అర్పించారు. సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.



## భారత గణతంత్ర దినోత్సవ వేళ పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి...

అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

**పద్మ అవార్డులు వచ్చింది వీరికే..**

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్విందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు
జుమ్డే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు
సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు
లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్య సమరయోధురాలు
గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్
మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య
బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాట
పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత
విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం
చైత్రం దేవ్‌చంద్ పవార్, మహారాష్ట్ర, పర్యావరణ పరిరక్షణ

# పునర్నిర్మాణం దిశగా ఏపీ పరుగులు

అమరావతి, జనవరి 25 (నిఘా న్యూస్): ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా? మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపిఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు



హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రూ.95 వేల కోట్లతో రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. ఆరు నెలల్లో డీపీఆర్ రెడీ అవుతుంది. అతిపెద్ద రిఫైనరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మొదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుందని అన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలూ తగ్గిపోయాయి. వారికి ఇచ్చే రాయితీలూ జగన్ ఆపేశారు. నేను మళ్లీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నా. వీటిని మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నా. అందువల్ల ముందు వీటిపై దృష్టి పెట్టాలి. వీటితోపాటు పరిశ్రమలూ తెచ్చుకోవాలి. ఏపీలో పర్యాటక రంగం పెరగాలి. వ్యవసాయంలోనూ డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలి. ఆక్వా కల్చర్‌ను పెంపొందించాలి. దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, డీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం. దావోస్ పర్యటనకు వెళ్తే మనం నాలెడ్జ్ అప్?గ్రేడ్ చేసుకోవచ్చు. ప్రపంచం ఎటు వెళ్తుందో తెలుసుకోవచ్చు. ప్రపంచం ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఇండస్ట్రీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీద నడుస్తోంది. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తులు చేసే వస్తువులు గ్లోబల్ రేంజ్‌లో తయారు చేస్తే ఎక్కువ రేటు సంపాదించ వచ్చు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో దేశంలోనే ఏపీ హబ్‌గా మారాలి. ఇందు కోసం ప్రయత్నాలు ప్రారంభించాం. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అంతర్జాతీయంగా అందరూ ఆమోదిస్తున్నారు. మన వాళ్లకూ ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పనిచేసే తత్వం ఉంటుంది. ఏపీలో విధ్వంసమైన బ్రాండ్, వ్యవస్థలను ట్రాక్‌లో పెడుతున్నామని చంద్రబాబు చెప్పారు. ఇకపోతే వైసీపీ కీలక నేత విజయసాయి రెడ్డి రాజకీయాలకు గుడ్‌బై చెప్పేయడం, విజయసాయి రెడ్డి రాజకీయ సన్యాసంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. విజయసాయి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని అన్నారు. ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని తెలిపారు. 'నేను అంతకుమించి ఆ విషయం పై కామెంట్ చేయను' అని స్పష్టం చేశారు.

## లక్ష్యం దిశగా దేశం పయనం

మొదటి పేజీ తరువాయి...

తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ÷ూడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ÷ూజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## నిఘా నీడలో దేశ రాజధాని

న్యూఢిల్లీ, జనవరి 25 (నిఘా న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్‌ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరి రక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుం దన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హౌటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట

మొదటి పేజీ తరువాయి...

అమావాస్య రోజున అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబా అభిషేకం తర్వాత మహాపూజ ప్రారంభించి నాగోబా జాతర ప్రారంభం కానుంది. అందుకోసం మెస్రం వంశీయులు ఈనెల 10వ తేదీన కేస్లాపూర్ నుంచి గంగాజల పాదయాత్ర చేపట్టి వందల మైళ్ళు కాలినడకన గోదావరిలోని హస్తలమడుగు వద్దకు చేరుకుంది. పవిత్ర గంగాజలాన్ని సేకరించి తిరుగు ప్రయాణంలో ముందస్తుగా చేపట్టిన ఆచార సాంప్రదాయాల్లో మొదటి ప్రధాన ఘట్టాన్ని పూర్తిచేసుకుని ఇంద్రవెల్లిలో ఇంద్రాదేవికి మహాపూజ నిర్వహించారు. ఆపై కాలినడకన పవిత్ర గంగాజలంతో మెస్రం వంశ పెద్దలు వారి వెంట మేస్రం వంశ కుటుంబాలు ఎడ్లబండ్లతో కుటుంబ సమేతంగా కేస్లాపూర్ లోని మర్రిచెట్ల వద్దకు చేరుకున్నారు. శనివారం నుంచి రెండు రోజులపాటు మర్రిచెట్ల వద్దనే బస చేసి సాంప్రదాయ ఆచార కార్యక్రమాలను కొనసాగిస్తారు. ఈనెల 28వ తేదీ నాడు కేస్లాపూర్ లోని నాగోబా ఆలయ ప్రాంగణంలోని గోవాడ వద్దకు చేరుకుని, గంగాజలంతో నాగోబా ఆలయానికి మెస్రం వంశీయులు చేరుకుంటారు. ఆలయ శుద్ధి తర్వాత అర్ధరాత్రి నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి మహాపూజ ప్రారంభించనున్నారు. అనంతరం నాగోబా జాతర ప్రారంభం కానుంది. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రాజ్యసభకు విజయసాయి రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 25 (నిఘా న్యూస్): వ్యక్తిగత కారణాలతోనే వైకాపా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్‌కు విషయం తెలిపే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. తనలాంటి వారు ఎందరు బయటకు వెళ్లినా జగన్‌కు వచ్చిన నష్టం లేదన్నారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని.. దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. 'ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైకాపా 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైకాపాకు 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ది పొందుతుంది' అని విజయసాయిరెడ్డి అన్నారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. 'సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్దాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్దాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్.. ఇలా మూడు తరాలుగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారితో విభేదాలు లేవు.. భవిష్యత్తులోనూ రావు. 2011 ఆగస్టు 10న ఎఫ్‌ఐఆర్ ఫైల్ చేశారు. ఆ కేసుల్లో అప్రూవర్‌గా మారాలని ఎంత బలవంతపెట్టినా నిరాకరించాను. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం చేయడం నాకు తెలియదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాపై కాకినాడ సీపోర్టుకు సంబంధించిన కేసు పెట్టారు. లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఈడీ విచారణకు హాజరయ్యాను. కేవీ రావుతో సన్నిహిత సంబంధాలు, వ్యాపార లావాదేవీలు లేవని చాలా స్పష్టంగా చెప్పాను. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన తన పిల్లలపై ప్రమాణం చేయాలి. కేసు పెట్టాకే కాకినాడ సీపోర్టు లావాదేవీల విషయం తెలిసింది. విక్రాంత్‌రెడ్డితో నాకున్న పరిచయం తక్కువ. నాకు ఏ వ్యాపారాలు లేవు.. నేను దేనిలోనూ భాగస్వామిని కాదు. 365 రోజులూ పార్టీ కోసమే పనిచేశా. వ్యాపార లావాదేవీలపై నాతో మా వియ్యంకుడు ఏరోజూ చర్చించలేదు. కుటుంబ వ్యవహారాలు బాగుండాలంటే ఆర్థిక, వ్యాపార లావాదేవీలు ఉండకూడదని బలంగా నమ్ముతానని అన్నారు. రాజకీయాల నుంచి తప్పుకొంటే ఇంకా బలహీనుడిని అవుతాను. అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?నన్ను ఎందుకు తప్పిస్తారు? నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు వేరు. రాజ్యసభ ఎంపీగా అటు రాష్ట్రానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేను. నాకంటే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులు రాజ్యసభకు వస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారనే కారణంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నాకు ఎవరిపైనా కోపంలేదు.. రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. ఎవరికీ భయపడే తత్వం నాది కాదు. దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటాను'అని విజయసాయిరెడ్డి అన్నారు.



## అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

హైదరాబాద్, జనవరి 25 (నిఘా న్యూస్): తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయ మూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్. మధుసూదన్ రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

## రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

హైదరాబాద్ జనవరి 25 (నిఘా న్యూస్): రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నది. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదాం. అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఢిల్లీలో పాగాకు బీజేపీ యత్నాలు

మొదటి పేజీ తరువాయి...

పూర్తి యాజమాన్య హక్కుల్ని కల్పించడం ద్వారా గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నిబంధనలు, ఢిల్లీలో చట్టాల ప్రకారం ఆ కాలనీల్లో భవనాలను నిర్మించుకునే హక్కు, వాటిని అమ్ముకునే హక్కుకానీ వారికి లభిస్తుంది. ఢిల్లీలో సీల్ చేసిన 13 వేల షాపుల్ని తెరిచేందుకు న్యాయపరమైన సలహాలను న్యాయవాదులతో కలిసి చర్చిస్తాము. దీని కోసం ప్రత్యేకంగా జ్యుడిషియల్ అథారిటీతో ఈ షాపులను తిరిగి ఆరునెలల్లోపు తెరుస్తాము' అని ఆయన అన్నారు. అలాగే ఢిల్లీలో వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి ప్రకటించారు. ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు కార్మికులు జీవిత బీమా పొందే అవకాశమున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. ఢిల్లీలో నిరుద్యోగ యువత కోసం 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు బిజెపి ప్రకటించింది. వందశాతం ఢిల్లీని ఎలక్ట్రిక్ బస్ నగరంగా మార్చనుంది. ఆప్ హయాంలో యమునా నదిని శుభ్రపరచలేదు. తాము అధికారంలోకి వస్తే యమునా నదిని శుభ్రపరుచుతామని బిజెపి తెలిపింది. ఇక మహిళలకు నెలకు 2 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు బిజెపి హామీ ఇచ్చింది.



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామ నాయకులు తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ గ్రామ సర్పంచ్ ద్వారంపూడి వెంకట్ రెడ్డి డివిఆర్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి హాజరయ్యారు.

*-బిక్కవోలు, జనవరి 25 (నిఘా న్యూస్):*

## ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు



**బిక్కవోలు, జనవరి 25 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తాత్కాలిక తాసిల్దార్ డి వి ఎస్ ఎస్ కృష్ణ రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు. ముందుగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం నిర్వహించి విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించి ఓటు విలువను తెలియజేశారు తదుపరి 50 సంవత్సరములు దాటిన ఓటర్లకు సత్కారం గావించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు ద్వారా మీకు నచ్చిన ప్రభుత్వాన్ని నియమించు కోవచ్చ ని ఓటు ఒక ఆయుధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ రవి వీఆర్వో అశోక్ విఆర్వో పోతురాజు తదితర రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**మేడ్చల్, జనవరి 25 (నిఘా న్యూస్):** వైద్య ఖర్చుల కింద మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ మున్సిపల్ పట్టణ పరిధిలోని అత్వెల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ జాకట దేవరాజ్ బాధితురాలికి 27,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా వెనుకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని దేవరాజ్ వెల్లడించారు. వైద్య ఖర్చుల కింద సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని అడగగానే మంజూరు చేయించిన కౌన్సిలర్ జాకట దేవరాజుకు బాధితురాలు డి.దివ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల జరిమాన

### పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్



**చంద్రగిరి, జనవరి 25 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల సిఐ యం.సుదర్శన్ ప్రసాద్ ఆధ్వర్యంలో గుంత గాదంకి, దామలచెరువు హైవే రోడ్డు వద్ద పాకాల ఎస్.ఐ యం.ఎన్.సంజీవరాయుడు సిబ్బందితో కలిసి శనివారం వాహనాలు తనిఖీ చేశారు.నూతన చట్టాలు అమలులోకి రావడంతో మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల రూపాయలు, బహిరంగ ప్రదేశాలలో ధూమపానం,మద్యం తాగిన, వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోకపోయినా,అతివేగంగా వాహనాలు నడిపిన వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించ పడుతుందని అన్నారు. హెల్మెట్ లేని,రికార్డు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు. లైసెన్స్ లేనివారికి ఐదు వందల రూపాయలు జరిమానా విధించబడుతుంది అని అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని,వారికి వాహనాలు ఇవ్వరాదని అలా ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. పాకాల మండల పరిధిలో ప్రమాదాల నివారణకు తగు భద్రత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో గుణశేఖర్, అర్జున్,మహర్షి,శీను,అయ్యప్ప,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**తెలంగాణ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర - 2025 డైరీ ని శనివారం రాష్ట్ర అధ్యక్షుడు గందమల్ల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి గరిగబోయిన మల్లేష్, ఇచ్చోడ మాజీ మండల్ అధ్యక్షుడు అశోక్ ముస్తపురి తదితరులు పాల్గొన్నారు.**

*-అంబర్ పేట జనవరి 25 (నిఘాన్యూస్):*

# అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

### మేడ్చల్ మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ



**మేడ్చల్. జనవరి 25 (నిఘా న్యూస్):** పేద బడుగు బలమైన వర్గాలకు చెందిన అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను ఇవ్వాలని మేడ్చల్ మున్సిపల్ పట్టణ కమిషనర్ బి.నాగిరెడ్డికి మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో అర్హత కలిగిన వేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంపై ఆమె మండిపడ్డారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాత్రం ప్రజా పాలన పేరుతో వార్డు సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలలో మూడు గ్యారంటీలు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు,రైతు భరోసా పథకాల విషయంపై గ్రామ,వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజలకు పథకాలు అందిస్తామని చెప్పి సగానికి పైగా అందించకపోవడంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఆమె ఎండగట్టారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్‌లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అదే తీరును అవలంబిస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇళ్లకు చేసుకున్న దరఖాస్తులను స్వీకరించి మంజూరి చేయకపోవడంపై మేడ్చల్ మున్సిపల్ పట్టణ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు రేషన్ కార్డు దారులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వాడుకొని రాష్ట్రంలో సొమ్మొకడిదైతే సోకొకడిదిగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.అర్హులైన పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను రాజకీయలకు అతీతంగా నిష్పక్షపాతంగా గుర్తించి అమలు చేయాలని మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కిషన్ రావు,దాత్రిక లక్ష్మణ్, కిషన్ రావు పంతులు, పాతూరి సుధాకర్ రెడ్డి,జాకట ప్రేమ్ దాస్,మైసరి రాజు(విశ్వేశ్వర్),సిహెచ్ శ్రీనివాస్ గౌడ్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్,మున్సిపల్ పట్టణ బీజేవైఎం నాయకులు వంశీ విజయ్ వంజరి,బి రాఘవరెడ్డి, వంశీధర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, అభిలాష్ రెడ్డి,జాకట బాబు, రాజు, వేలూరి సంతోష్, దాతరబోయిన సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల చేతుల్లో దేశ భవిష్యత్తు

### న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్



**అంబర్ పేట, జనవరి 25 (నిఘా న్యూస్):** దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ డిడి కాలనీలోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు మీద-ఓటు ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండిన వారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని,ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్యార్థి అబ్దుల్ అర్షాద్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాకాలలో ఓటరు దినోత్సవ ర్యాలీ




**చంద్రగిరి, జనవరి 25 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాకాల తాసిల్దార్ కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు రెవిన్యూ సిబ్బందిచే ర్యాలీ తాసిల్దార్ సంతోష్ సాయి ఆధ్వర్యంలో,ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాల విద్యార్థులచే ర్యాలీ శనివారం ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష,కళాశాల సిబ్బందిచే నిర్వహించారు.విద్యార్థులచే మానవ హారం చేపట్టారు.ఈ సందర్భంగా పాకాల తాసిల్దార్ సంతోష్ సాయి మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు పాకాలలో ర్యాలీ నిర్వహించామని తెలిపారు.18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం,వర్గం,ఎటువంటి ఒత్తుడలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని రెవెన్యూ సిబ్బంది,విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించామని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17సంవత్సారాలు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలని సూచించారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సుపురస్కరించుకొని పాకాల తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.సీనియర్ సిటిజన్స్ ను శాలువా కప్పి ప్రముఖులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిటి కళ్యాణ్,జూనియర్ అసిస్టెంట్ వినోద్,వి.ఆర్.ఓలు చక్రపాణికృష్ణ పిళ్ళై,నిరోష,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు



**రామన్నపేట, జనవరి 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట కేంద్రంలో వాహనదారులు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ పిజీవి చిట్టిబాబు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్, రామన్నపేట మండల విద్యాధికారి జ్యోతి, డిప్యూటీ ఏంఈవో శ్రీనివాస్ రెడ్డి లు హాజరైనారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నెల రోజులుగా నిర్వహిస్తున్న భద్రత వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు, వాహనాలు ఎక్కి దిగేటప్పుడు, రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, సైకిల్ లపై వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులతో పాటు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. 18 సంవత్సరాల నుండి లైసెన్స్ లేనివారు మీసేవ సెంటర్లలో స్లాట్ బుక్ చేసుకొని కార్యాలయాలకు వచ్చి లైసెన్సులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వారోత్సవాలు నెల రోజులు పాటు కొనసాగుతాయని ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు సంబంధిత డిపార్ట్మెంట్ వారు పాల్గొని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా తోడ్పాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం మాసోత్సవా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, విద్యార్థులు ర్యాలీగా సుభాష్ సెంటర్ వరకు వెళ్లి మండల కేంద్రంలోని వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య పోలీస్ సిబ్బంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పిఎన్ జనార్ధన రావు, ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖధీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**బాలాపూర్, జనవరి 25 (నిఘా న్యూస్):** ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు డివిజన్లలో సుమారు 3.63 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ 26 జనవరి నుండి ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఇతర పార్టీలు చెప్పే అబద్ధాలతో అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, స్థలం ఉన్నవారికి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇప్పటికే రూ.500 కు గ్యాస్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, ప్రజలు తమ పాలనలో సంతోషంగా ఉన్నారని, ప్రజలకు ఇచ్చిన మిగతా హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంలో సుమారు 135 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, దానికి ఆర్టీసీకి 4500 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు చెల్లించిందని అన్నారు. ఏ ఆశలు, ఆకాంక్షలతో తెలంగాణ ఏర్పడిందో ఆ దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 55 వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చేనగారి లక్ష్మారెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకులు వివిధ కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ రింగ్ రోడ్.. అలైన్ మెంట్ మార్చాలని కలెక్టర్ కు వినతి పత్రం



**భువనగిరి, జనవరి 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో రీజినల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పులు చేసి రైతులకు న్యాయం చేయాలనీ రైతులతో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన భువనగిరి మాజీ ఏమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లిమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం



**వలిగొండ, జనవరి 25(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వెంకటాపురం నందు డా.సంతోష్ కుమార్ పాండే, అడిషనల్ డైరెక్టర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ స్వామి వారి కళ్యాణంలో పాల్గొని, వేదపండితులచే ఆశీర్వచనం చేసి శ్రీ స్వామి వారి మెమోంటో, క్యాలెండర్,ప్రసాదం అందచేసారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు గుండు జగన్ మోహన్ రెడ్డి, ఈతప రాములు, గజ్జల అమరేందర్, రేఖల ప్రభాకర్, అంబాల ఉషయ్య, కొమిరె భాలేశ్వర్,అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ క్షేమం కోసం రన్ ఫర్ రోడ్ సేఫ్టీ





**హైదరాబాద్, జనవరి 25 (నిఘా న్యూస్):** సమాజ సంక్షేమంతో పాటు పౌరస్పృహ పట్ల నిబద్ధతతో 'రన్ ఫర్ రోడ్ సేఫ్టీ' అనే కార్యక్రమాన్ని గౌడియం స్కూల్ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ కీర్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించినట్లు తెలిపారు. సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజం కావాలంటే రహదారి భద్రత చాలా ముఖ్యమని, ప్రజల్లో అవగాహన, ఫిట్‌నెస్, సామాజిక బాధ్యత అనే సంస్కృతిని పెంపొందించడంలో గౌడియం పాఠశాల నిరంతర కృషిని ఎస్పీ ప్రశంసించినట్లు తెలిపారు. 2కే, 5కే, 10కే రన్ విభాగాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిసిబ్బంది సహా సుమారు 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు.

## శిల్పారామంలో అలరించిన భరతనాట్య ప్రదర్శన



**ఉప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం అభినయ నృత్య జ్యోతి గురువు నల్ల పద్మజ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. మూషిక వాహన, పుష్పాంజలి, ఏకదంతాయ, శ్రీమన్నారాయణ, జయ జనార్ధన, మహాలక్ష్మి స్తోత్రం, నటేశ కౌతం, గోవర్ధన గిరిధారి, భోశంభో, శివ తాండవం మొదలైన హాసిని, సిరి చందన, వైష్ణవి, హరిణి, ధృవీక, అద్రిక, ఆధ్య, ధృవీక, మధురాక్షి, సాహితి,నైనా, స్వేచ్ఛ, నందిని, శ్రీవాణి, మోక్షిత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.



తన కూతురు వివాహానికి రావాల్సిందిగా రాజ్యసభ ఎంపీ వద్ది రాజు రవిచంద్రని ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
-ఉప్పల్, జనవరి 25(నిఘా న్యూస్):

## విద్యుత్ ఘాతంతో గుడిసె దగ్ధం



**ధర్మపురి, జనవరి 25 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో సుంకరి పోచయ్య తన 4గురు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న గుడిసె శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. గుడిసెలో మంటలు రావడంతో చుట్టుపక్కల వారు చూసి నీళ్లు చల్లి మంటలు ఆర్పారు. గుడిసెలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. తెలిపారు. సుంకరి పోచయ్య కొడుకు మధు గుడిసెతో పాటు ఇంట్లో కొన్ని వస్తువులు,డబ్బులు కాలిపోయాయని,లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి కాలిన గుడిసె పరిసర ప్రాంతాలను పరిశీలించి పంచనామా చేసి నష్టం వివరాలను పై అధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఉప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్):** జాతీయ భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉప్పల్ లోని జోషి విద్యానికేతన్ స్కూల్ లో ఉప్పల్ ఆర్టీవో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ తల్లిదండ్రులు తప్పకుండా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించేలా సూచించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమా, ఏ ఎన్ వి ఐ శ్రీనివాస్, కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామంతపూర్ లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



**రామంతాపూర్, జనవరి 25 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లో అభివృద్ధి పనులలో భాగంగా ఐమాస్ లైట్లను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వేయించారు. కొత్తగా ఎనిమిది ఐమాస్ లైట్లు కార్పొరేటర్ మంజూరు చేయించారు. ఇందులో భాగంగా శనివారం డీమార్ట్ పక్కన, ఇందిరానగర్ రోడ్డులో కూడా వేయించడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేట్ మాట్లాడుతూ డివిజన్లో ఇంకా ఎక్కడైనా సరే అవసరం ఉన్న చోట ఐమాస్ట్ లైట్లు వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకట్రావు, ఉలుగొండ నారాయణదాసు, కల్మకల్ల లింగం,పడిగెం నగేష్,దానయ్య,సతీష్, శీలం సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా ఓటర్ల దినోత్సవం



**ఉప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్):** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి సూచించారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయం వద్ద ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వాణి రెడ్డి సిబ్బంది, ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు విలువ తెలిసిన ఎవరైనా ఓటును అమ్ముకోరని, ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటారని పేర్కొన్నారు. విధిగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు ప్రతి మనిషికి బ్రహ్మాస్త్రం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి తహసీల్దార్ సునీల్ కుమార్, ఆర్.ఎం. అశ్విని, జూనియర్ అసిస్టెంట్ అనంతరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకం

### జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్



**కాచిగూడ, జనవరి 25 (నిఘా న్యూస్):** పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ -16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ పిలుపునిచ్చారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు ను వినియోగించుకునే విధంగా తమ తల్లిదండ్రులను విద్యార్థులు చైతన్య పరచాలని ఆయన కోరారు. మతం, జాతి, కులం, వర్గం ,భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటేస్తామని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. వి.ముగ్గుల పోటీలు, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీల విజేతలకు మారుతి దివాకర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నోడల్ ఆఫీసర్ రజిత, కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి ప్రభుత్వ హైస్కూల్ హెడ్ మాస్టర్ కె,విజయలక్ష్మి, అధ్యాపకులు వి.ప్రసాద్ రావు, రామ్ మోహన్, అనిల్ రెడ్డి, బుష్రా, మీరజుద్దీన్, ఉపాధ్యాయులు ఉదయగిరి ప్రభాకర్, వీరేశం, శోభ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**తూప్రాన్, జనవరి 25 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యం ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18 ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా జనవరి 25న జరుపు కుంటున్నదే జాతీయ ఓటరు దినోత్సవం. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో వివిధ పాఠశాల విద్యార్థులచే ర్యాలీగా వెళ్లి ఓటర్ దినోత్సవాన్ని అధికారులు నాయకులు నిర్వహించినారు. ఓటు వెయ్యకపోతే కొంపలు ఎందుకు మునుగుతాయా అనే అంశాలపై ప్రజల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు. ఓటు వెయ్యకపోతే ఏమవుతుంది..? అవినీతి కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. "నేను ఒక్కణ్ని ఓటు వెయ్యకపోతే ఏమవుతుంది, ఏం కాదులే అని చాలా మంది భావిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే సముద్రం కదా, అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది, అంతేకాదు ఓటు వేస్తే అదో కిక్కు ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం నడిరోడ్డున నిలబెట్టి నిలదియ్యగలం కాబట్టే అవకాశం దొరికినప్పుడల్లా ఓటు వేసేయాలి ప్రజాస్వామ్య వ్యతిరేకులకు చుక్కలు చూపించాలి. ఇందులో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంఈఓ పార్వతీ సత్యనారాయణ, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, నంద్యాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామికి సామూహిక కళ్యాణాలు



**పెదపూడి, జనవరి 25 (నిఘా న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు కొలుచుకునే శ్రీ వెంకటేశ్వర స్వామికి పెదపూడి కి చెందిన వైశ్య కులస్తులు 50 మంది దంపతులు సామూహిక కళ్యాణాలు జరిపించుకున్నారు. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏకాదశి పర్వదినమున సామూహిక కళ్యాణాలు జరగడం ఇదే ప్రథమం. కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామంలో శ్రీఅలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఏకాదశి సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున సప్తనధీ జలాభిషేకాలు, పంచామృతాభిషేకములు, పూలతో స్వామివారికి అలంకరణ, అమ్మవారికి కుంకుమ పూజలు పెదపూడికి చెందిన చందువోలు సూర్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులు స్వామివారి కళ్యాణం చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి రఘుమాచార్యులు మాట్లాడుతూ ఏకాదశి పర్వదినమున స్వామివారి కళ్యాణ మహోత్సవమును జరిపించుకోవడం వల్ల ఆయా కుటుంబాలలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంపదలతో తులతూగుతారని తెలిపారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గొల్లల మామిడాడ గ్రామంలోని సూర్య నారాయణపురంలో గుమ్మడికాయలో వెలసిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణంలో ఆచరించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో.. జవహర్ నవోదయ పాఠశాలను స్థాపించాలి



**బోడుప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 7 జవహర్ నవోదయ పాఠశాలలను మంజూరు చేయడం జరిగింది. అందులో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో ఒక పాఠశాల నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసినందుకు ప్రధానమంత్రితో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు, రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎలాంటి భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రప్రభుత్వంతో సఖ్యత కొనసాగిస్తూ ఈ విద్యాలయాలను సాధించారని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు కేటాయించిన జవహర్ నవోదయ పాఠశాల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయవలసిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ యొక్క అధికారిక కార్యాలయాలు, వారియొక్క అధికారిక ఈ-మెయిల్లకు లేఖలు రాయడం జరిగిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవును వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రం అందించినట్లుగా వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతులు కలిగి హైదరాబాద్ మహానగరానికి అత్యంత చేరువలో ఉండడమేగాకుండా ఢిల్లీ స్థాయిలో అవార్డులు పొందినటువంటి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాఠశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి పేద విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని విశాల వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు అవకాశం కలుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు. పాఠశాల ఏర్పాటుకు తగిన స్థలం కేటాయించేందుకు అధికారులను ఆదేశించవలసిందిగా లేఖ ద్వారా నాయకులను కోరగా, సానుకూలంగా స్పందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లుగా తెలియజేశారు. ఈ విషయంలో కేంద్రరాష్ట్ర మంత్రులు, మల్కాజిగిరి ఎంపీ కూడా స్పందించి పాఠశాల ఏర్పాటుకై అన్ని రకాల చర్యలు చేపడతారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాఠశాల ఏర్పాటుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి పనిచేయవలసిన సమయం ఆసన్నమైనదని, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ పార్టీ ముఖ్య నాయకులను కలిసి వినతిపత్రాలు సమర్పించి పాఠశాల ఏర్పాటుకై విద్యార్థుల భవిష్యత్తుకై కృషి చేయాలని అన్ని రాజకీయపార్టీల నాయకులను దేవరకొండ వెంకటా చారి కోరారు.

### నల్ల చెరువు కట్టపై..

# వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయం చూపండి



### ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవికి బిజెపి నేతల వినతి పత్రం

**ఉప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ నల్లచెరువు కట్టమీద పండ్ల వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీఐ లక్ష్మీ మాధవిని కలిసి బిజెపి నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలన పండ్ల కోసం వాహనాలు రోడ్లమీద నిలపడం వలన ట్రాఫిక్ జామ్ అవడం అదే కాకుండా ఇటీవలే ఓ యువకుడు కూడా ప్రమాదానికి గురై మరణించడం జరిగిందని, కావున పండ్ల వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతూ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల బారిన ఎవరు పడకుండా అరికట్టాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన సర్కిల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీమాదవి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలుపుతూ జిహెచ్ఎంసి అధికారులు సహకారం కూడా ఎంతో అవసరం అని మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలక్రిష్ణ గౌడ్ ,జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్,ప్రధాన కార్యదర్శి వర్కల రాజేందర్ గౌడ్, బొరంపేట మురళి కృష్ణ, ఈదులకంటి నవీన్ గౌడ్,గోరిగే శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, అడెపు రమేష్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం తహసీల్దార్ వెంకట శివయ్యకు అత్యుత్తమ గౌరవం




**గన్నవరం, జనవరి 25 (నిఘా న్యూస్):** గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారిగా విధులు నిర్వహించిన గన్నవరం తహసీల్దార్ కట్ట వెంకట శివయ్యకి అత్యుత్తమ గౌరవం లభించింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిచే ఉత్తమ సహాయ ఎన్నికల నమోదు అధికారిగా ఎంపిక చేయబడ్డారు. 2024 సంవత్సరానికి గానూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల అభ్యాస పురస్కారం శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఆయనకు జ్ఞాపికను ప్రదానం చేయబడింది. ఈ ప్రతిష్టాత్మక గౌరవం ఆయన 2024 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక ఓటర్ టర్న్ ఔట్ సాధించడంలో ప్రతిభ చూపడం, ఏం ఎల్ సి ఎన్నికల డినోవో ఎలక్ట్రోరల్ రోల్ సిద్ధం చేయడం, ఓటర్ ల ప్రత్యేక సంక్షిప్త సవరణలో (ఓటర్ నమోదు) ఎలక్ట్రోరల్ రోల్ సిద్ధం చేయడంలో చూపిన సమర్థతకు గుర్తింపుగా పురస్కారం అందజేయబడింది. ప్రజాస్వామ్యం బలోపేతం చేయడంలో చూపించిన నిబద్ధతకు దక్కిన రాష్ట్రస్థాయి పురస్కారం.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### రామన్నపేట ఏఎస్ఐ సురేందర్



**రామన్నపేట, జనవరి 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ సురేందర్ అన్నారు. డాన్ బోస్కో హైస్కూల్లో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాపిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్ బోస్కో హైస్కూల్లో పిజివి చిట్టీ బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ పి ఎన్ జనార్ధన రావు,హెడ్ కానిస్టేబుల్ ఎస్,కె జానీ పాషా,ఎస్ కృష్ణమూర్తి,లింగస్వామి, స్కూల్ ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖాదీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత జన్మదిన వేడుకలు




**శేరిలింగంపల్లి, జనవరి 25 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అరణ్యభవన్ లోని ఆమె ఛాంబర్ లో కలసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఆమె మరిన్ని విశిష్టమైన సేవలు అందించాలని అలాగే ప్రజా సమస్యలపై అనర్గళంగా మాట్లాడి వాటినీ పరిష్కరించి, మహిళా నాయకురాలిగా తెలంగాణకు తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, మియాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాయికోటి శ్రీకాంత్, నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## శంభునిపేట పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం



**వరంగల్, జనవరి 24 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శంబునిపేట స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ కలెక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి కి అభివృద్ధి పనుల గురించి, అదే విధంగా కాలేజీ అభివృద్ధి, స్టడీ సర్కిల్ గురించి ఒక వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, పిఎసి చైర్మన్ కేడల జనార్ధన్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, బోలు గొడ్డు అనిల్ మంతెన సునీత, విలాసాగరం శ్రీనివాస్ చిన్న, పాలకుర్తి సుమన్ సయ్యద్ బషీర్ మునుకుంట చంద్రమౌళి, కర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత: ఆళ్ళ



బాపులపాడు, జనవరి 25 (నిఘా న్యూస్): రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాలతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలంలోని, రంగన్నగూడెం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం గ్రామ పంచాయితీ, గ్రామ రెవిన్యూ అధికారి ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 75 సంవత్సరాలు వయస్సు దాటిన వయోవృద్ధులు మైనేని కృష్ణారావు, తంగెళ్ళమూడి చిరంజీవి, లావు వీరరాఘవయ్య, కొలుసు గంగాజలం తదితరులను గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కసుకుర్తి అర్జునరావు, ఎంపిటిసి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, గ్రామ రెవిన్యూ అధికారి జి.సీమోను తదితరులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇదే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు మాత్రమే కాదు, ఒక బాధ్యత, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే సరియైన ప్రజాస్వామ్యాన్ని సంపాదించుకోగలరు అన్నారు. 18 ఏళ్ళు నిండిన యువత అందరూ ఓటరుగా చేరి తమ హక్కును పొందాలని, పోలింగు రోజున బయటకు వచ్చి ఓటు వేయనివారు ప్రలోభాలకు లొంగి ఓట్లు వేసినవారు రాష్ట్ర, దేశ పరిస్థితులు, ప్రజాస్వామ్యాన్ని గూర్చి మాట్లాడటానికి అనర్హులు. విద్యావంతులు సైతం సమయం లేదని, పోటీలో ఉన్నవారు తమకు నచ్చలేదనో, ఇలా ఏదో ఒక కారణంతో ఓటింగ్ నకు దూరంగా ఉంటున్నారని దీనివల్ల కొద్ది ఓట్ల తేడాతో అనర్హులు గద్దెనెక్కే అవకాశం ఉందని, ఇది భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపుతుంది, ఓటు వేయని పౌరుల వల్ల సమాజం మొత్తం నష్టపోతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. 2024 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఓటర్లందరూ చైతన్యంగా ఉండి 80 శాతం పైగా గన్నవరం నియోజకవర్గంతో సహా రాష్ట్రం మొత్తం ఓటింగ్ లో పాల్గొనటంవల్ల రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడి పరిపాలన గాడిన పడిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రస్తుతం జనవరి 5న తాజా ఓటరు లిస్టులు ప్రచురించినందున గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను కొత్తగా గ్రామంలో పెళ్ళిళ్లు అయ్యి గ్రామానికి వచ్చిన వధువులను కొత్తగా ఓటర్లుగా చేర్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయటానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, ఇలపర్తి సంసోను, బి.ఎల్.ఓ లు షేక్ నజీమున్నీసా, సి.హెచ్ ప్రసాద్, పోలీస్ మిత్ర షేక్ సహీదా, డిజిటల్ అసిస్టెంట్ తొమ్మండ్రు జయమ్మ, ఎం.పి.యు.పి.స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి స్వర్ణలత, ఎస్.ఎం.సి చైర్మన్ నత్తా అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## 50 కోట్ల అభివృద్ధి పనులకు.. పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

### కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 25 (నిఘా న్యూస్): పేదఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మునిసిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ పండుగలు జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎజెండా అంశములపై చర్చించి వార్డుకు రూ.2 కోట్లు, విలీనమైన నాలుగు గ్రామపంచాయతీలకు గ్రామానికి 50 లక్షలు మొత్తం రూ.50 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించుటకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.35 కోట్ల 11 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ముందు ముందు మరిన్ని నిధులు కేటాయించి పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మాస్టర్ పోటీల్లో రాణించాలి

### జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్




శేరిలింగంపల్లి, జనవరి 25 (నిఘా న్యూస్): జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు కేరళలో నిర్వహించే జాతీయ మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లామాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ పిలుపునిచ్చారు. జాతీయ మాస్టర్స్ పోటీల్లో పాల్గోనున్న రంగారెడ్డి జిల్లా మాస్టర్లకు శనివారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ట్రాక్ సూట్లను అందచేశారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తమ జిల్లానుండి 23 మాస్టర్స్ (12 మహిళలు, 11 పురుషులు) పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ నెల 5 వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ పోటీల్లో 100 మెడల్స్ సాధించి 2వ స్థానంలో నిలిచినట్టు, జాతీయ స్థాయిలో సైతం రాణించడం ఖాయమని కొండా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి, శివలీల రెడ్డి, నాగలక్ష్మి, శైలజ, శ్వేత, ఏసురత్నం, రామారావు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం




శేరిలింగంపల్లి, జనవరి 25 (నిఘా న్యూస్): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ లోని న్యూబ్లూమ్ హైస్కూల్లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ వారు జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవము'గా 2011వ సంవత్సరము నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 'ఓటింగ్ వంటిది ఏదీ లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలలో భాగంగా వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు అలాగే ర్యాలీలు నిర్వహిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత వీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఫణికుమార్, సభ్యుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్, జనవరి 25 (నిఘా న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 4, 14,15 19, 20 వ 31వ డివిజన్లలో పలు కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాతరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, జెనిగే భారతమ్మ కోమరయ్య యాదవ్, వివిధ పార్టీల నాయకులు బొర్ర జగన్ రెడ్డి, రామోజీ శ్రీశైలం, ఎర్ర జైహింద్, జెనిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగి నందుకు హత్యా యత్నం



తిరుపతి, జనవరి 25 (నిఘా న్యూస్): అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఓ వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటన జనవరి 24వ తేదీ రాత్రి తిరుపతి పట్టణములో సత్యనారాయణపురం సమీపము నందు చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు తిరుపతికి చెందిన బోయిన బాబు తిరుమలపై చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబం పోషించే వాడిని తెలిసింది. బోయిన బాబు ఈనెల 24వ తేదీ రాత్రి యధావిధిగా వ్యాపారం ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు సత్యనారాయణపురం సమీపంలో బోయిన బాబుపై మూ కుమ్మడిగా దాడి చేసి ఇనుప రాడ్లతో బలంగా కొట్టారని వారి నుండి తప్పించుకోవడానికి బాబు తన కుడి చేతిని అడ్డుపెట్టుగా దుండగులు చేసిన దాడిలో బాబు కుడిచేయి వేళ్ళు విరిగిపోయాయని దీంతో గట్టిగా కేకలు వేయడంతో దుండగులు పరారైనారని తెలిసింది. ఈ దాడికి తిరుమలలో టిటిడి పద్మావతి అతిథి గృహంలో అసిస్టెంట్ సారాబుగా పనిచేస్తున్న కొనిశెట్టి రాము. ఇతని సోదరుడు రాయల సారంగి తిరుమల వైసీపీ యువజన కాంగ్రెస్ నాయకులు కొని శెట్టి ప్రవీణ్ కారణమని బాధితుడు ఆరోపిస్తున్నాడు. కొని శెట్టి రాములు హెూటల్ నిర్వహణ అభివృద్ధి కోసం బోయిన బాబును డబ్బులు అప్పుగా అడిగినట్లు తెలిసింది. కొని శెట్టి రాములు అప్పుగా అడిగిన డబ్బులను బోయిన బాబు తనకు తెలిసిన వారి దగ్గర 30 లక్షల రూపాయలు బోయిన రాములు మధ్యవర్తత్వం వహించి డబ్బులు ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై బోయిన బాబు, కొనిశెట్టి రాములను డబ్బులు అడిగినట్లు దీన్ని జీర్ణించుకోలేక ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడ్డాడని బాధితుడు ఆరోపిస్తున్నాడు. బోయిన బాబు డబ్బులు అడిగిన సందర్భంలో కొనిశెట్టి రాములు వర్గీయుల మధ్య మాటల యుద్ధం మాట మాట పెరిగి బాబును కులం పేరుతో తిట్టినట్లు ఆరోపిస్తున్నాడు. ఇకమీదట డబ్బులు వ్యవహారం పదేపదే అడిగితే తన అంతు చూస్తామని కొనిశెట్టి రాములు వర్గీయులు బెదిరించినట్లు తెలుస్తున్నది. దుండగుల దాడిలో గాయపడిన బాధితుడు తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్

### విజేతలకు మంత్రి సురేఖ చేతుల మీదుగా బహుమతులు



వరంగల్, జనవరి 25 (నిఘా న్యూస్): కేపీఎల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ రామస్వామి దేవస్థాన గ్రౌండ్లో డే నైట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్స్ ని గత 15 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు క్లాసిక్ క్రికెట్ క్లబ్ చైర్మన్ ఎం.అక్తర్ తెలియపరిచారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వివిధ జిల్లా నుంచి 32 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నట్టు వారు తెలిపారు 26 జనవరి ఆదివారంరోజునజరగబోయేఫైనల్ మ్యాచ్ మహబూబాబాద్ జిల్లా, జమ్మికుంట జట్ల మధ్య పోటీ జరుగుతుందని చైర్మన్ ఎం అత్తరు తెలిపారు ఇందులో గెలుపొందిన జట్ల కు ఆదివారం ఫైనల్ మ్యాచ్ విజేతలకు ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా విజేతలకు మొదటి బహుమతి 70 వేల రూపాయల నగదు బహుమతి రెండవ బహుమతి కప్పు 30 వేల రూపాయల నగదు మూడో బహుమతి కప్పు 15 వేల రూపాయల నగదు నాలుగో బహుమతి కప్పు 10 వేల రూపాయలు నగదు అందజేస్తారని తెలియపరిచారు. ఫైనల్ మ్యాచ్ రోజు వచ్చే క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మ్యాచ్ అనంతరం మహా అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లాసిక్ క్రికెట్ క్లబ్ చైర్మన్ ఇనైతుల బేగ్ అక్తర్ తెలిపారు.

## ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫీక్



రామంతాపూర్, జనవరి 25 (నిఘా న్యూస్): యువత క్రీడా స్ఫూర్తితో జీవితంలో అన్ని రంగాల్లోనూ రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏ క్రీడా పోటీలలో నైనా గెలుపు ఓటములు ఉంటాయన్నారు. ఎంత క్రీడాకారులు పోటీ పడిన విజయం సాధించేది ఒకరేనన్నారు. ఈ స్ఫూర్తితోనే క్రీడా పోటీల్లో పాల్గొంటూనే ఉంటారన్నారు. రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో శనివారం నిర్వహించిన టోర్నమెంట్ను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్, మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి , సుర్వి మురళి గౌడ్, జిమ్ సందీప్, ఆకారపు అరుణ్, నామ్ రాజి రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,బుక్కా సురేష్, నాగమల్లయ్య,గరిక సుధాకర్, జలీల్ పాష,లుకాస్,పుస సత్తి అన్న, ఉదయ్ భాస్కర్ గంగా పుత్ర ,సత్తన్న, ఆదినారాయణ గౌడ, షకీల్, వజీర్ బాబా, బుల్లెట్ అశోక్, సంధ్యా రాణి, గాయత్రి, సందీప్, భాస్కర్, సతీష్, శగా శ్రీధర్, నయీమ్, నాని, సూరి, మధు, శ్రీనివాస్ గౌడ్, రమేష్, నరసింహ, మతిన్, సాయి, అరుణ్, పబ్బు గణేష్, సాయి, నాగమల్లయ్య, పెంటయ్య, జంగా రెడ్డి తదితరులు పలుగొన్నారు.

## చైతన్య భారతి స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్

### ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి



ఉప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్): ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిదని ఉప్పల్ కార్పోరేటర్ రజితా రెడ్డి అన్నారు. కేవలం మార్కులు ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో ఉప్పల్ కావేరి నగర్ లోని చైతన్య భారతి స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని కార్పోరేటర్ రజితా రెడ్డి తెలిపారు. స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వేములకొండ వెంకన్న గౌడ్, సత్తార్, ప్రణయ్ యాదవ్, రాఘవేంద్ర గుప్త, హనుమంత్, బజార్ నవీన్ గౌడ్, అమర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికో మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

- తెలుగుదేశంలోనే మహిళలకు ప్రాధాన్యత
- అన్ని రంగాల్లో మహిళలకు అవకాశం
- బైరెడ్డిపల్లి మహిళా సమాఖ్య సభ్యులకు 13.92 కోట్ల చెక్కుల పంపిణీ



పలమనేరు, జనవరి 25 (నిఘా న్యూస్): తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని పలమనేరు ఇందులో అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మెగా రుణమేళా కార్యక్రమానికి ఆయన శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా 13.92 కోట్ల మెగా చెక్కును మహిళా సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు విద్యా, ఆర్థిక, రాజకీయ పరంగా అవకాశం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. మహిళల అభివృద్దే సమాజాభివృద్ధి అనే సిద్ధంతంతో మహిళా సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజకంగానే గాక పారిశ్రామికంగా ఎదగాలని తెలిపారు. మహిళల కోసం నాడు ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారి అభ్యున్నతికి బీజం వేశారని వివరించారు. తదనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబు సైతం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రధానంగా దీపం పథకంతో పాటు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలు స్వశక్తితో రాణించేలా చేసారన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా మహిళలు పారిశ్రామికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతోందని ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక శక్తిగా భవిష్యత్తులో ఎదగాలని బ్యాంకర్లు మహిళలకు విరివిగా రుణాలు అందించి వారితో పాటు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ,ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టిలతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తహసీల్దార్ మాధవ రాజు, డీపీఎంయు హరికృష్ణ రెడ్డి, ఏపీఎం సాయిలత సిబ్బంది ఉన్నారు.

## పల్లవి పాఠశాలలో చిత్రలేఖన పోటీలు




బోడుప్పల్, జనవరి 25 (నిఘా న్యూస్): పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాష, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వారి సహకారంతో తాతయ్య, నానమ్మ, అమ్మమ్మ, మనవడు, మనవరాళ్ళ మధ్య శాశ్వతమైన అనుబంధాన్ని దృఢపరుచుటకు వారికి చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశేష ఆదరణ లభించి అనేక మంది ఆసక్తిగా ముందుకు వచ్చారు. మనవడు, మనవరాళ్ళతో కలిసిపోయి చిన్నతనాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ ఎంతో ఉత్సాహంగా కళాత్మక చిత్రాలను రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని దీప ప్రజ్వలనంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గీతా భాస్కర్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా తన్మయి రెడ్డి, వడ్ల రఘునందన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అథితులు విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ పిల్లల అభ్యున్నతికి ఇల్లు, పాఠశాల మధ్య పరస్పర సహకారం ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలలు, కుటుంబాలు కలిసి పని చేసినప్పుడు పిల్లలు మానసికంగా, సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

## ఘనంగా ముగిసిన సబ్ జోన్ బాలుర ఆటల పోటీలు



గన్నవరం, జనవరి 25 (నిఘా న్యూస్): గత రెండు రోజుల నుంచి గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న గన్నవరం సబ్ జోన్ సీనియర్, జూనియర్ బాలుర క్రీడలు ఘనంగా శనివారం ముగిశాయి. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుండి 8 క్రీడాంశాలలో సుమారు గా 500 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. క్రీడాకారులను గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు దేవినేని సులోచన, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సి.హెచ్.ఎస్తేరు సుచరిత పరిచయం చేసుకున్నారు. ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన జట్లు తిరిగి ఫిబ్రవరి 4 నుండి జరగబోయే సెంట్రల్ జోన్ పోటీలకు అర్హత సాధించాయి. కో కో క్రీడాంశానికి సంబంధించి జూనియర్ బాలుర విభాగంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానం, గొల్లనపల్లి హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. షటిల్ బ్యాట్మింటన్కు సంబంధించి గన్నవరం బాలుర హై స్కూల్ జట్టు ప్రథమ స్థానం, ఆత్కూరు హై స్కూల్ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ క్రీడాంశానికి సంబంధించి గొల్లనపల్లి హై స్కూల్ ప్రథమ స్థానం, రేమల్లి హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. టెన్నికాయిట్ క్రీడాంశానికి సంబంధించి ప్రథమ స్థానం గొల్లనపల్లి హై స్కూల్ జట్టు, ద్వితీయ స్థానం వీరవల్లి హై స్కూల్ సాధించాయి. అలాగే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాంశానికి సంబంధించి వీరపనేనిగూడెం హైస్కూల్ జట్టు ప్రథమ స్థానం, ఇందుపల్లి హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. త్రో బాల్ సంబంధించి వీరవల్లి హైస్కూల్ జట్టు ప్రథమ స్థానం, ఆరుగొలను స్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. సాఫ్ట్ బాల్ క్రీడాంశానికి సంబంధించి గన్నవరం హై స్కూల్ జట్టు ప్రథమ స్థానం, వీరపనేని గూడెం హై స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు గన్నవరం సబ్ జోన్ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలకు కృష్ణాజిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి దనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, గన్నవరం సబ్ జోన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, బిఎస్.రామచంద్రుడు, గౌరవ సలహాదారులు ఎస్.సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు జి.కృష్ణప్రియ, కె.వి.రామారావు, సిహెచ్ బాలకృష్ణ, కే.గీత శాంతి, శ్రీదేవి, తాన్య గిరి, లక్ష్మణరావు, విజయ్ కుమారి తదితర వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు.



అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ కాస్య విగ్రహ ఏర్పాటు కోసం మాజీ ఎంపీ వి.హనుమంతరావు శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విహెచ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పోలీసులతో విగ్రహ ఏర్పాటు పై చర్చలు జరిపారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అక్కడ విహెచ్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో అంబర్ పేట సిఐ అశోక్, సామాజిక కార్యకర్త అంబేద్కర్ వాది బొర్లకుంట దీపక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, కొటం అనిల్ కుమార్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 25 (నిఘా న్యూస్):*

## వెంకట్ రెడ్డి నగర్ లో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం



**రామంతపూర్, జనవరి 25 (నిఘా న్యూస్):** వెంకట్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెంబర్- 11 గల్లీ లో పొంగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారానికి కొత్త పైప్ లైన్ కోసం కృషి చేస్తానని ఆకారపు అరుణ్ పేర్కొన్నారు.వాటర్ వర్క్స్ అధికారులతో శనివారం వెంకట్ రెడ్డి నగర్ సీట్ నెంబర్ 11 లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ ఎండీ రజినీకాంత్,మేనేజర్ రవీందర్, లక్ష్మన్, శ్రీను, శ్రీనివాస్, బాబు, సబ్బీర్, వాసు, విజయ్, పాషా, నాగరాజు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పేద మహిళకు కార్పొరేటర్ పవన్ స్కూటీ అందజేత



**బాలాపూర్, జనవరి 25 (నిఘా న్యూస్):** మీర్పేట్ 10వ డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ లో నివసించే తన్నీరు ధనలక్ష్మి అనే నిరుపేద మహిళకు స్థానిక కార్పొరేటర్ ముద్దా పవన్ స్వంత నిధులతో సమకూర్చిన స్కూటీ వాహనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కెఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ తాను ఒక స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్నానని, ఉద్యోగంలో భాగంగా పలు ప్రదేశాలు తిరుగుతూ సర్వే చేస్తున్నానని, ద్విచక్ర వాహనం కొనే స్థోమత తనకు లేకపోవడంతో స్థానిక నాయకులతో కార్పొరేటర్ ను సహాయం కోరగా వెంటనే స్పందించి ఆయన స్కూటీని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత ఓటు హక్కును వినియోగించు కోవాలి

### తెలుగు మహిళా అధ్యక్షురాలు మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు జుత్తిక సూర్యకుమారి



**పెదపూడి, జనవరి 25 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు మహిళా అధ్యక్షురాలు మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు జుత్తిక సూర్యకుమారి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు దినోత్సవవేడుకలు యువ ఓటర్లతో జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఓటుహక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ రాజ్యాంగం ఇచ్చిన గొప్ప హక్కు అని ఈ ఓటు ఉపయోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకొని రాష్ట్ర అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడాలని ప్రతి ఒక్కరు కూడా ఓటును కులం మతం వర్గం భాష వంటివి ఏ విధమైన ఒత్తిడిలకు తల ఒగ్గ కుండా నిర్భయంగా ఓటు వేస్తూ అందరికీ ఈ నినాదాన్ని తెలియజేయాలని విద్యార్థులకు యువ ఓటర్లులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలుగు మహిళా అధ్యక్షురాలు జుట్టుగా సూర్యకుమారి కృష్ణ వీఆర్వో శ్రీనివాసరావు బిఎల్వోలు పాల్గొన్నారు.

# కొండల్ రెడ్డి నా శిష్యుడు.. అందుకే అవిశ్వాసం తీర్మానం పెట్టి తొలగించలేదు

### మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

**ఘట్ కేసర్, జనవరి 25 (నిఘా న్యూస్):** నాయకుడు ప్రజలకు జవాబుదారిగా ఉన్నప్పుడే గ్రామమైన, పట్టణమైన అభివృద్ధి చెందుతుందని మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన, పోచారం మున్సిపాలిటీ పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రజల అవసరాల మేరకు నాయకుడు నిత్యం ప్రజలకు జవాబుదారిగా నిలిచిన నాడే గ్రామమైన, పట్టణమైన అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ ఈ పాలకవర్గం ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి చెందిందని ఆయన కొనియాడారు. చైర్మన్ కొండల్ రెడ్డి కౌన్సిలర్ సభ్యులను కలుపుకొని వారి వారి వార్డులలో నిరంతరం తిరుగుతూ సేవలందించి అవార్డులను కౌన్సిలర్ సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని నా పేర్కొన్నారు కొండల్ రెడ్డి అనే నాయకుడు నా శిష్యుడు ఆ శిష్యుడు ఎంత



ఎదిగితే అంత సంతోషిస్తానని ఆయన మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ మున్సిపాలిటీలో కొండల్ రెడ్డి అంత మంచి నాయకుడు లేనందునని అవిశ్వాసం ఏర్పాటు చేయలేదని ఆయన ఈ సభాముఖంగా తెలియజేశారు కొండల్ రెడ్డి స్థానంలో వేరొకరు ఉన్నట్టయితే వారిని 4 సంవత్సరాల తర్వాత ఖచ్చితంగా అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ పదవి నుంచి తొలగించే వాళ్ళమని ఆయన వివరించారు. కొంతమంది నాయకులు పాలకవర్గంలో చిచ్చులు పెట్టి మున్సిపాలిటీ సర్వనాశనం చేస్తున్నప్పటికీ ఎవరికీ తలగకుండా ఈ పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు చైర్మన్ అభివృద్ధి వైపే చూసి మున్సిపాలిటీని అభివృద్ధి దిశలో తీసుకెళ్లారని ఆయన అభినందించారు. అనంతరం చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఐదు గ్రామాలలో దాదాపు 60 కోట్ల తో భవనాలు సిసి రోడ్లు వీటి రోడ్లు భూగర్భ డ్రైనేజీలు జంక్షన్ అభివృద్ధి సనిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వివరించారు. అనంతరం కౌన్సిలర్లు వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో ఉన్నటువంటి గ్రామాల పెద్దలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా వార్డుల కౌన్సిలర్లను శాలువాలు కప్పి పూల గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో మంత్రి సురేఖ పర్యటన

- కందగట్ల కోటేశ్వర్ మృతదేహానికి నివాళులు అర్పించిన కొండా సురేఖ
- మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కొండా సురేఖ

**వరంగల్, జనవరి 25 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్లో మంత్రి కొండ సురేఖ పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు కందగట్ల హరిత భర్త, కోటేశ్వర్ మరణించి నందున శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్ర కొండా సురేఖ రంగసాయిపేటలోని వారి నివాస గృహానికి విచ్చేసి కోటేశ్వర్ మృతదేహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కందగట్ల హరిత కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా చూస్తానని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. అనంతరం 42 వడివిజన్లోని బైపాస్ రోడ్ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ సందర్శించి కళాశాల ఆవరణతో పాటు, డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ తదితర వాటిని పరిశీలించినారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్



తూర్పు నియోజక వర్గానికి సంబంధించిన సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల డిగ్రీ కళాశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగు తున్నందున ఈ కళాశాలకు ప్రభుత్వ భూమిని కేటాయించి సొంత భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. విద్యార్థినిలు అందరూ చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఖిలావరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విరాటి రాధిక తోపాటు సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం వాసులకు గవర్నర్ అవార్డుల ప్రదానం




**అశ్వారావుపేట, జనవరి 25 (నిఘా న్యూస్):** ప్రారంభంలో ఓటు హక్కు విలువ గురించి వెనుకబడిన కొండరెడ్ల కులస్థులకు మొదటి ఓటు ప్రాధాన్యతలో యువతకు మొదటిగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఐటీడిఏ పిఓ శ్రీ. బి. రాహుల్ ఆదేశాల మేరకు రెడ్డిగూడెం గ్రామం నుండి ఇద్దరిని పంపడం జరిగింది. అశ్వారావుపేట మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మల చిన్నవెంకటరెడ్డి -పద్మ దంపతుల కూతురు ఉమ్మల సరోజినీ, యట్ల పోతురెడ్డి-ధనలక్ష్మి దంపతుల తనయుడు యట్ల సందీప్ రెడ్డి వివరించారు. ఈ క్రమంలో వారు వివరించిన తీరుకు రాజ్ భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా వారికి అవార్డు ప్రదానం చేశారని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## ఓటు హక్కుపై విద్యార్థుల అవగాహన ర్యాలీ




**అశ్వారావుపేట, జనవరి 25 (నిఘా న్యూస్):** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీగా తిరిగారు. ఓటు ప్రాముఖ్యతనుతెలియజేసే నినాదాలతో ర్యాలీ వీధులు మార్మోగింది. ప్లకార్డులపై సందేశాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించడంద్వారా దేశానికి బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు చైతన్యం కలిగించడంతో పాటు యువతలో ఓటు హక్కుపై ఆసక్తిని పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన జిఎంఆర్



**అమీన్ పూర్, జరిగిన 25 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీ లో సహ్ గర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక దారిని ఆక్రమించిన రియల్టర్

### చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

**పలమనేరు, జనవరి 25 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా గంగవరం మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామస్థులకు వాడుకలో నున్న శ్మశాన దారిని పట్టణానికి చెందిన ఓ రియల్టర్ ఆక్రమించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు గ్రామస్తులు మాట్లాడుతూ గంగవరం రెవెన్యూ సర్వే నెంబర్ 336-2 నందు 3 ఎకరాల 12 సెంట్ల భూమి మధ్యలో రాజు కాలువ, దారి పూర్వము నుండీ ఉందన్నారు. కానీ రియల్ ఎస్టేట్ దారుడు రాజుకాలువ దారిని కూడా పూర్తిగా మూసి వేశారన్నారు. ఈమేరకు శనివారం గ్రామస్తులు అంతా కలిసి రాజు కాలువ, దారి వున్నదని అడిగితే, రియల్టర్ సమాధానం చెబుతూ అదిఎక్కడో వున్నదని తప్పుడు సమాధానం చెప్పాడన్నారు. అలాగే ఇదే దారిలో తమ గ్రామదేవత గంగమ్మను దర్శనం చేసేందుకు ఈదారి నుండే వెళ్లి వచ్చే వారమన్నారు. దీంతో రియల్టర్ సమాధానం చెబుతూ ప్రస్తుతం ఈభూమి ల్యాండ్ కన్వర్షన్ అయిన కారణంగా ప్రస్తుతం దారి మీకు వదలలేమని గ్రామస్తులతో అన్నారని



తెలిసింది. కావున సికరాజపల్లి చెరువుకు, రాజ కాలువలు ఎన్నివున్నాయో సర్వేచేయించి, మా గ్రామ ప్రజల సౌకర్యము కొరకు శ్మశాన దారిని అధికారులు పునరుద్ధరించ వలసిందిగా అధికారులను గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించక పోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

### ఎంఈఓ పోతు ప్రభాకర్

**ధర్మపురి, జనవరి 25 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశానికి విచ్చేసిన ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం పత్తిపాక అన్ని మౌలిక వసతులతో బాటు నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని,ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తూ విద్యార్థుల సర్వతో ముఖా భివృద్ధికి కృషి చేస్తుందని కావున ప్రతీ ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా నూతనంగా మండల విద్యాధికారిగా భాద్యతలు స్వీకరించిన ప్రభాకర్ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.పి.నరేందర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఏలేటి పద్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువతలో స్కిల్ ను డెవలప్ చేయడమే లక్ష్యం

- అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుంది
- ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు వారి ఉచ్చులో పడొద్దు
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**మహేశ్వరం, జనవరి 25 (నిఘా న్యూస్):** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ప్రతిపక్ష పార్టీలు నాయకులు ప్రజలకు లేనిపోనివి చెప్పి రెచ్చగొట్టొద్దని హుందాతనంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాలలో 17 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి ఇతర దేశాల నుంచి తీసుకొచ్చిన కోటి 70 వేల కోట్లు నిధులలో అగ్ర భాగం మహేశ్వరం నియోజకవర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అన్నారు. డెవలప్మెంట్ సంబంధించిన యూనివర్సిటీ ఏర్పాటు చేసి అక్కడ యువతకు తగ్గట్టు నైపుణ్యం నేర్పించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. డెవలప్మెంట్ సంబంధించిన యూనివర్సిటీ ఏర్పాటు చేసి అక్కడ యువతకు తగ్గట్టు నైపుణ్యం నేర్పించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. వ్యవసాయ భూమిలేని రైతులకు 12వేలు అందిస్తామన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు. దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. లబ్ధిదారులు అభద్రతా భావానికి లోను కాకూడదన్నారు. రాజకీయం చేయాలనుకునే వాడు ఎప్పుడు రాజకీయం చేస్తాడు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఏ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చరిత్రలో మొట్ట మొదటి సారిగా చేస్తుంటే ప్రతిపక్షాలకు కడుపు మండుతుంది అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ఇస్తామన్నారు.



ఎక్కువమంది అప్లికేషన్ పెట్టుకుంటే మరో సంవత్సరం కొంతమందికి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, కమిషనర్ వాణి రెడ్డి, మేయర్ చిగురింత పారిజాత రెడ్డి, నాయకులు దీప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, జానకిరామ్, యూసఫ్ ఖాద్రి, షేక్ జహంగీర్ చింతకింది నవీన్ గౌడ్, కృష్ణా నాయక్, శమంతక ప్రభాకర్, కౌన్సిలర్స్ ఎరుకల శివకుమార్ గౌడ్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బాకీ విలాస్,జపాల భావన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మార్వో నాగజ్యోతి




**నిజాంపేట్ జనవరి 25 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో శనివారం 15జాతీయ ఓటర్ దినోత్సవం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ప్రచార రతంలో తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ చౌరస్తా వరకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటర్ నమోదు ప్రక్రియ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తహసీల్దార్ నాగజ్యోతి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతి యువకులు ఓటు హక్కు ప్రాధాన్యత వివరిస్తూ ఓటర్ గా నమోదు చేయించి ఓటు హక్కు వినియోగించుకొని ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విధంగా అవగాహన కల్పించడం ఓటర్ దినోత్సవ లక్ష్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామికం లో బలమైన పునాది ఓటు శతబాల పోరాట ఫలం రాజ సౌదా రాజరికనికి చరమ గీతం ఏలికలును ఎన్నుకునే పాలితుల్ని నిర్ణయించి వజ్రాయుధం ఓటు ప్రతి గ్రామంలో బూత్ లెవెల్ అధికారులు సంబంధిత అధికారులు ప్రత్యేక ఓటర్ నమోదు ఇంటి నుంచి ఓటు తమ ఓటును వృధా కాకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని వారికోసం ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది చేతకాని వారు వృద్ధులు దివ్యాంగుల కోసం ఇంటి నుంచి బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది ఎన్నికల్లో ఓటు వేసేందుకు యువత ఎంతో ఆసక్తి చూపుతున్నారు. పట్టణ ప్రాంతం కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఓటు సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక ప్రక్రియగా నిలిచే లోకసభ ఎన్నికలు సుమారు 100 కోట్లు ఓటర్లు లక్షల్లో పోలిగ్ కేంద్రాలు సిబ్బంది వేలది అభ్యర్థులు ఇంతటి భారీ ప్రజాస్వామిక క్రతువు సజావుగా జరిగేలా చూసే గురుతర బాధ్యత మోస్తూ వస్తున్న కేంద్రం ఎన్నికల సంఘం 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్తానాన్ని పూర్తి చేసుకుంది. 1950 జనవరి 25న ఏర్పాటైన ఈసీ శనివారం 76 ఏట అడుగు పెడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ ఐ జాన్సన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ సెట్ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి రికార్డ్ అసిస్టెంట్ పండరి జూనియర్ అసిస్టెంట్ రమేష్ శ్రీకాంత్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాథోడ్ ప్రవీణ్ పీడీ విఠల్ నాయక్ సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో పదునైన ఆయుధం కోటుహక్కు

### మిత్ర మండలి అధ్యక్షులు శిఖా శాంసన్



**బెల్లంకొండ, జనవరి 25 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వ్యక్తి అస్తిత్వాన్ని నిలబెడుతూ, వ్యవస్థ మార్పుకు నాంది పలుకుతుందని, ఓటు అనేది కుల, జాతి, మత, లింగ, భాషలకు అతీతంగా అందరికీ కల్పించిన సార్వత్రిక సమానత్వ హక్కు అని శ్యామ్ మిత్రమండలి గౌరవాధ్యక్షులు శిఖా శాంసన్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శ్యామ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా క్రోసూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించిందని, తద్వారా 18 సంవత్సరములు నిండిన ప్రతి భారతీయుణ్ణి ప్రజాస్వామ్యంలో భాగం చేసిందని, దీనికి బీజం వేసిన మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు భారత ఎన్నికల సంఘం 20 25 థీమ్ ను ఓటింగ్ లాగా ఏమీ లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రకటించిందని అన్నారు. భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉత్సవాలను పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఓటర్ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్న ఏ అనుక్య ఎం.ధనవిద్య యన్ స్కూలు ప్రధానోపాధ్యాయులు జి.రామాంజ నేయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోగినేని సాంబశివరావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు దుగ్గి బాబురావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి కార్యదర్శి షేక్ జానీ భాష విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లింగాల ప్రశాంత్

**ఖమ్మం, జనవరి 25 (నిఘా న్యూస్):** సైబర్ నేరగాళ్లు అనేక రకాల జిత్తులు ఉపయోగిస్తున్నారని మధ్య వయస్కులు వృద్ధులు దుర్బలులై ఉంటారని యువత మోసగాళ్లు పన్నిన ఉచ్చులో పడుతున్నారని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడోద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైరా రోడ్డు నందు గల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లింగాల ప్రశాంత్, చర్చి రోడ్ బ్రాంచి మేనేజర్ మురళీ కృష్ణ తెలియజేశారు. శనివారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రజలకు సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా ఉండాలని చూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్ల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. మొబైల్ నెంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించబడిందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ( టిఆర్ఏఐ) నుండి కాల్స్ చేస్తున్నామని మోసగాడి నుండి కాల్స్ యస్.ఎం.యస్. వస్తుంది సైబర్ నేరగాళ్ల మీ పోన్ సేవలు నిలిపి వేయబడుతున్నాయని కూడా చెబుతారని అన్నారు. ఆతర్వాత సైబర్ క్రైమ్ పోలీసు విభాగం అధికారిగా నటిస్తూ మోసగాళ్లుకు కాల్ ఫార్వర్డ్ చేయబడుతుందని తెలియజేశారు. ఒక పోలీసు అధికారిగా నటిస్తూ మోసగాడు బాదితుడు లేదా బందువుపై నేరం ఆరోపణలు చేస్తాడని నకిలీ సిబిఐ అధికారి వీడియో లేదా ఆడియో కాల్ ద్వారా విచారణ జరిపి డిజిటల్ అరెస్టు అని మోసగాడు బెదిరిస్తాడని తెలిపారు. కస్టమర్ వద్ద పార్శిల్ చిక్కుకుందని మీ పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది కుటుంబ సభ్యుడిని అరెస్టు చేశారని, స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవండి అంటూ, కెవైసి గడువు ముగిసిందని సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని తదితర అంశాలపై సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలలో బద్బులు మాయం చేస్తారని ప్రజలు గమనించాలని ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# సునీల్ రావు బీజేపీలో చేరడానికి కారణమేంటి..!

- మేయర్ పదవి కోసమేనా
- అవక తవకలు తప్పించుకోవడానికా
- బీఆర్ఎస్ లో ఇమడ లేకనా..!



**కరీంనగర్, జనవరి 25 (నిఘా న్యూస్):** కరీంనగర్లో చాన్నాళ్ల తర్వాత రాజకీయం రసవత్తరంగం మారింది. ఒకప్పుడు కాంగ్రెస్ కు ఆ తర్వాత బీఆర్ఎస్ కు కంచుకోటగా ఉన్న కరీంనగర్లో ఇప్పుడు బీజేపీ జెండా రెపరెపలాడడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కరీంనగర్ లో బిజెపి ఉన్నా పార్లమెంటు సీటు వరకే పరిమితమైంది. అయితే బిజెపి నాయకుడు బండి సంజయ్ పార్టీని పటిష్టం చేయడంలో సఫలీకృతు డయ్యారని అంటూ ఉంటారు. కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మారి, ఇప్పుడు కేంద్రమంత్రి హొదాలో ఉన్నారు. అయితే సొంత జిల్లా కరీంనగర్ లో పార్టీని విస్తృత పరచడంలో శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణ తాజాగా కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ సునీల్ రావుతోపాటు కొంతమంది కార్పొరేటర్లు బిజెపిలోకి చేరడమే నని తెలుస్తోంది. కొంతకాలంగా సునీల్ రావు ఇతర పార్టీలోకి మారుతారు అన్న ప్రచారం జరిగింది. కానీ ఆయన ఏ పార్టీలోకి మారుతారునేది స్పష్టత లేదు. తాజాగా శనివారం ఆయన ఓ ఫంక్షన్ హాల్ లో పదిమంది కార్పొరేటర్లతో కలిసి బిజెపిలోకి బండి సంజయ్ సమక్షంలో చేరారు. యాదగిరి సునీల్ రావు బీజేపీలోకి చేరడానికి కారణాలేంటి అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం సత్యనారాయణ మేనల్లుడు అయిన యాదగిరి సునీల్ రావు మేనమామ బాటలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ లోకి వెళ్లిన సునీల్ రావు రెండోసారి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేయర్ పదవిని దక్కించుకున్నారు. గత 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో కొన్ని నియోజక వర్గాలు కాంగ్రెస్ వశ యమయ్యాయి. కరీంనగర్ నియోజకవర్గం మాత్రం బీఆర్ఎస్ ఖాతాలో పడింది. అప్పటినుంచి సునీల్ రావు ఇతర పార్టీలోకి మారుతారు అన్న ప్రచారం సాగింది. ఇదిలా ఉండగా పార్టీలో అంతర్గత కొమ్ములాటలు ఉన్నట్లు సమాచారం. పార్టీలోని కొందరు నాయకులతో సునీల్ రావుకు విభేదాలు ఉన్నట్ల కొందరు అనుకుంటున్నారు. ముఖ్యంగా కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని కొంత సొంత పార్టీ నేతలే సునీల్ రావుపై విమర్శలు చేశారు. గతంలో ఈ విభేదాలు బయట పడడంతో పార్టీ అధిష్టానం సముదాయించి వివాదాన్ని సద్దుమణిగేలా చేసినట్లు సమాచారం. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కి కేంద్ర సహాయ మంత్రి పదవి వచ్చినప్పటి నుంచి ఆయనకు మేయర్ సునీల్ రావ్ దగ్గర ఉంటున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కొందరు సొంత పార్టీ నేతలు సునీల్ రావు వ్యవహారంపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఈ విమర్శలపై సునీల్ రాజ్ స్పందించి కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల కోసమే బండి సంజయ్ తో కొన్ని కార్యక్రమాలకు వివరించారు. తాను ఎప్పటికైనా బీఆర్ఎస్ లోనే ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు మేయర్ పదవీకాలం ముగియడంతో వచ్చే ఎన్నికల్లో మేయర్ పదవి దక్కించు కోవడానికి సునీల్ రావు బీజేపీలోకి వెళ్లినట్లు కొందరు చర్చించు కుంటున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ లో బీఆర్ఎస్ తో పాటు బిజెపి కార్పొరేటర్లు ఎక్కువగా ఉన్నారు. తాజాగా సునీల్ రావు తో పాటు మరికొందరు చేరి, వీరు మళ్లీ పోటీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలిచి మేయర్ పదవి సాధించవచ్చనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొంత కాలంగా స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ పనుల్లో మేయర్ కోట్ల రూపాయలు కొల్లగొట్టారని కొందరు ఆరోపిస్తున్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో ఎన్నో ఆకుతోకలు జరిగాయని, ఈ అవకతవకలు బయట పడకుండా ఉండడానికే సునీల్ రావు బిజెపిలోకి చేరారని అంటున్నారు. కరీంనగర్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు మేయర్ సునీల్ రావు ఉండడంతో బీఆర్ఎస్ పటిష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు కీలక నేత అయిన సునీల్ రావు బిజెపిలోకి చేరడంతో పార్టీ పరిస్థితిపై కొందరు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. అలాగే బిఆర్ఎస్ లోని కొందరు కార్పొరేటర్లు గతంలో కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు మరి కొంతమంది బిజెపిలోకి వెళ్లడంతో ఆ పార్టీకి గడ్డు పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

## చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్

**చింతూరు, జనవరి 25 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, ఓ.ఎస్.డి.జగదీష్ అడహళ్లి, ఏ.ఎస్.పి.పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో చింతూరు మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాంలో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్, ప్రజలతో భోజనం కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. పేగ పంచాయతీ లో గల గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవటం, వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవుట, మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యం తో బాధపడుతున్నారని, సెల్ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాలు, ముఖ్య గ్రామాలకు అనుసంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ డిపార్ట్మెంట్, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు. ఈ మెడికల్ క్యాంపు లో సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యం పొంది యున్నారు. అదేవిధంగా ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగించాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరారు. అందుకు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా సానుకూలంగా స్పందించి, వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నందు 20 టీమ్స్ పాల్గొని ఉన్నతమైన క్రీడా పటిమను, స్ఫూర్తిని ప్రదర్శించి ,అల్లిగూడెం గ్రామానికి చెందిన టీమ్స్ గెలుపొంది, వారికి నిత్యం ఉపకరించే స్మార్ట్ వాచెస్, కప్పులను బహుకరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన విందు నందు సుమారు 800 మంది విందు స్వీకరించారు. పేగా పంచాయతీ సర్పంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ పోలీస్, వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడారు. సిఆర్పిఎఫ్ ఏఓపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామాలలో శాంతి భద్రతలు నెలకొన్నాయని, చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ చేతన్ బిఆర్, సిఐ నాగేంద్రప్రసాద్, చింతూరు పిఎస్ ఎస్ హెచ్ ఓ పి.రమేష్, చింతూరు డిప్యూటీ డా.పుల్లయ్య, చింతూరు పిహెచ్సి డాక్టర్.ఎం.వి.కోటి రెడ్డి, ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ డాక్టర్.ప్రసన్న, డా.బాల నరసింహుడు, డా.గురుతేజ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డా.రాజశేఖర్ రెడ్డి, డా.శశికళ, డా.జోష్న, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాజుపాలెంలో పశు ఆరోగ్య శిబిరం



**బెల్లంకొండ, జనవరి 25 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం లో ఉచిత పశు ఆరోగ్య శిబిరం తెదేపా మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్చు ఆనంద్ బాబు కలిసి శనివారం ప్రారంభించారు. మండల పశు వైద్యులు డాక్టర్ జి.బాలకృష్ణ రెడ్డి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 441 అందులో 17 ఎదగరాని పశు వులకు,2ఎద ఇంజక్షన్ లు,13 సుడి పరీక్షలు,అలాగే నట్టల నివారణ మందు 96 పెద్ద పశువులకు 46 దూడలకు తాపించడం,గొర్లు మేకలకు టీకాలు వేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో చలికాలంలో పాడి పశువులు అనుసరించవలసిన జాగ్రత్తలు సూచనలు వివరించడం జరిగినది. పశువర్ధక శాఖలో ఉన్న వివిధ పథకాల గురించి పాడి రైతులకు వివరించారు. అందులో ముఖ్యంగా పశుగ్రాసాగం పెంపకం,అలాగే పశుగణన, చెవులకు ఇయర్ ట్యాగ్ దాని ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓర్చు ఆనందరావు, గుంజ గంగారావు, ముళ్ళ బిక్షం, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.వీరయ్య, బెల్లంకొండ పశు వైద్యులు డాక్టర్.జి.బాలకృష్ణారెడ్డి పశుసంవర్ధక శాఖ సహాయకులు సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి

### చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



**చింతూరు, జనవరి 25 (నిఘా న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చింతూరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ అండ్ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఓటర్లను కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చింతూరు మండల రెవెన్యూ విభాగం, తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు ఆధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ.కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ప్లకార్డులు, నినాదాలతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. తొలుత అపూర్వ భరత్ పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి తాను కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దార్ చిరంజీవి బాబు, ఆర్ ఐ విఘ్నేష్,మల్లు దొర, రామచంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ మీరా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, అధ్యాపకులు యం.శేఖర్, జి.వెంకటరావు, యన్.యస్.యస్.ఆఫీసర్, జి.సాయికుమార్, యస్.అప్పనమ్మ, ఆర్.సిహెచ్.నాగేశ్వరరావు, యన్.రమేష్, బి.శ్రీనివాసరావు, యన్.వి.వి.యస్.యన్.మూర్తి, జె.ఎలిజబెత్, బి.అప్పలనాయుడు, కె.గణేశ్, డి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఐటిడిఎ సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగంపై వక్తలు అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇరువురు సీనియర్ ఓటర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ఘనంగా సన్మానించారు.

## నాగిరెడ్డి పాలెంలో ఆయుష్ వైద్య శిబిరం




**బెల్లంకొండ, జనవరి 25 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డిపాలెం ఎంపీపీ ఎస్ బీసీ అంగన్వాడి కేంద్రం నందు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్యం అవగాహన సదస్సు వైద్య శిబిరం నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత తెలియపరచి దోమ కాటు వలన ఐదు రకాల వ్యాధులు వస్తాయని అవి మలేరియా ఫైలేరియా చికెన్ గన్యా, స్వైన్ ఫ్లూ డెంగ్యూ మొదల వ్యాధులు వస్తాయని వాటి నివారణ గురించి తెలియపరిచి జాగ్రత్తలను పాటించాలని వేడి ఆహారాన్ని తీసుకోవాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరచి విద్యార్థినీ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు అంగన్వాడీ టీచర్ రేవతి ఆయుష్ సిబ్బంది వెంకట రామయ్య యోగా టీచర్లు భూక్యా హనుమంతరావు నాయక్ కోటేశ్వరమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలును విజయ వంతం చేయాలి

**సంగారెడ్డి, జనవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతినిధులను బాగస్వామ్యం చేయాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏపీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్



ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేసిన సైతాన్

### ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల, జనవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దోసుకెళ్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ ను పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్ళుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో, సీఎం చంద్రబాబుపై నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారి ఆశలు వొమ్ముచేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా టీడీపి నాయకులు పనిచేయాలని బైరెడ్డి కోరారు. సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు రక్షిస్తున్నారని, చంద్రబాబుకు అందరం అండగా ఉందాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఆకాష్ జూనియర్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య



**నల్లకుంట, జనవరి 25(నిఘా న్యూస్):** ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిలక్ నగర్ బాయమ్మగల్లీలో నివాసముంటున్న వి.విజయ్, స్వరూపల పెద్ద కుమారుడు అఖిల్ నారాయణగూడలోని ఆకాష్ జూనియర్ కాళశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కుటుంబ సభ్యులు తిరుపతి వెళ్లి వచ్చారు. తిరుపతి టూర్ లో ఉన్నప్పుడు అఖిల్ చదువుతున్న కళాశాల నుంచి వారికి ఫోన్ వచ్చింది. అఖిల్ కళాశాలకు ఎందుకు రాలేదని, వచ్చి పుస్తకాలు తీసుకొని వెళ్లాలని చెప్పారు. అయితే శనివారం పుస్తకాలు తెచ్చుకోమని తల్లిదండ్రులు అఖిల్ కు చెప్పగా, తనకు ఒంట్లో బాగలేదని, వెళ్లి పుస్తకాలు తీసుకొని రమ్మని తల్లిదండ్రులకు చెప్పారు. వారు కాలేజీకి వెళ్లిన వెంటనే మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లింద్రులు కాలేజీ నుంచి వచ్చి చూసేసరికి ఫ్యానుకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే కిందకు దించి ఆస్పత్రికి తీసుకెళ్లేసరికి అప్పటికే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. చెప్పారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ప్రేమ వ్యవహారమే అఖిల్ ఆత్మహత్యకు కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కొండల్ రెడ్డి నా శిష్యుడు

### అందుకే అవిశ్వాసం తీర్మానం పెట్టి తొలగించలేదు

### మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



**ఘట్‌కేసర్, జనవరి 25 (నిఘా న్యూస్):** నాయకుడు ప్రజలకు జవాబుదారిగా ఉన్నప్పుడే గ్రామమైన, పట్టణమైన అభివృద్ధి చెందుతుందని మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన, పోచారం మున్సిపాలిటీ పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రజల అవసరాల మేరకు నాయకుడు నిత్యం ప్రజలకు జవాబుదారిగా నిలిచిన నాడే గ్రామమైన, పట్టణమైన అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ ఈ పాలకవర్గం ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి చెందిందని ఆయన కొనియాడారు. చైర్మన్ కొండల్ రెడ్డి కౌన్సిలర్ సభ్యులను కలుపుకొని వారి వారి వార్డులలో నిరంతరం తిరుగుతూ సేవలందించి అవార్డులను కౌన్సిలర్ సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని నా పేర్కొన్నారు కొండల్ రెడ్డి అనే నాయకుడు నా శిష్యుడు ఆ శిష్యుడు ఎంత ఎదిగితే అంత సంతోషిస్తానని ఆయన మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ మున్సిపాలిటీలో కొండల్ రెడ్డి అంత మంచి నాయకుడు లేనందునని అవిశ్వాసం ఏర్పాటు చేయలేదని ఆయన ఈ సభాముఖంగా తెలియజేశారు కొండల్ రెడ్డి స్థానంలో వేరొకరు ఉన్నట్టయితే వారిని 4 సంవత్సరాల తర్వాత ఖచ్చితంగా అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ పదవి నుంచి తొలగించే వాళ్ళమని ఆయన వివరించారు. కొంతమంది నాయకులు పాలకవర్గంలో చిచ్చులు పెట్టి మున్సిపాలిటీ సర్వనాశనం చేస్తున్నప్పటికీ ఎవరికీ తలగకుండా ఈ పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు చైర్మన్ అభివృద్ధి వైపే చూసి మున్సిపాలిటీని అభివృద్ధి దిశలో తీసుకెళ్లారని ఆయన అభినందించారు. అనంతరం చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఐదు గ్రామాలలో దాదాపు 60 కోట్ల తో భవనాలు సిసి రోడ్లు వీటి రోడ్లు భూగర్భ డ్రైనేజీలు జంక్షన్ అభివృద్ధి సనిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వివరించారు. అనంతరం కౌన్సిలర్లు వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో ఉన్నటువంటి గ్రామాల పెద్దలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా వార్డుల కౌన్సిలర్లను శాలువాలు కప్పి పూల గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు పోచారం కౌన్సిల్ తీర్మానం





**ఘట్‌కేసర్, జనవరి 25 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రెండు కోట్ల 20 లక్షల 87 వేల నిధులను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శనివారం పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ప్రతిపాదన మేరకు, ఒక్కొక్క వార్డుకు 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం 18 వార్డులలో నిధులను కేటాయించినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ముందుగా సమావేశం మొదలు పెట్టగానే పోచారం మున్సిపాలిటీలో విలీనమైన ఐదు గ్రామాలపై చర్చ జరిగింది. ఆయా గ్రామాలకు మౌలిక వసతులను కల్పించడం కోసం కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఇస్మాయిల్ ఖాన్ గూడా, యంనంపేట్, అన్నోజిగూడ, నారపల్లి, పోచారం గ్రామాలలో ఉన్నటువంటి 18 వార్డులలో పలు అభివృద్ధి పనుల కోసం ఒక్కొక్క వార్డుకు 10 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. దీనికి కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవముగా ఆమోదించడం జరిగింది. అనంతరం మూడో వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ పేరు, మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నరసింహులు గౌడ్ విగ్రహం విషయాన్ని, కాంటాక్ట్ బోదాస్ వెంకటయ్య చేసిన పని విషయాన్ని చర్చలు చర్చించారు. దీనికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు గ్రామాలలో శానిటేషన్ డ్రైవ్ పారిశుద్ధ్య విభాగం ప్రజాపాలన నిర్వహణ కోసం స్టేషనరీ కోసం కొనుగోలు చేయుట టౌన్ ప్లానింగ్ సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీ పనులు మొదలగు అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్ రెడ్డి, మెట్టు బాల్రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీ శేఖర్ ముదిరాజ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సోమల శ్రీలత బుచ్చిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, భవతి సరిత స్వామి, సుర్వి సుధా లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, బద్దం మమతా రాణి జగన్మోహన్ రెడ్డి, కోఆప్షన్స్ సభ్యులు దాసరి శంకర్, అక్రమ్‌అలీ, ఏఇ మహిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి మేనేజర్ అంజన్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెనివాట్ల రైస్ మిల్లులో భారీ కుంభకోణం

### సుమారు 13 కోట్ల విలువైన వరి ధాన్యం మాయం

### గుట్టు చప్పుడు కాకుండా విజిలెన్స్ అధికారుల దాడులు

### ఆలస్యంగా వెలుగు లోనికి వచ్చిన వైనం



**మద్దూర్, జనవరి 25 (నిఘా న్యూస్):** మడలంలోని రెనివాట్ల గ్రామ శివారులో ఉన్న ఓ రైస్ మిల్ లో భారీ కుంభ కోణం. పక్కా సమాచారంతో అర్ధ రాత్రి రైడ్ చేసిన విజిలెన్స్ అధికారులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని రెణివట్ల శివారులో ఉన్న ఓ రైస్ మిల్ లో భారీ కుంభకోణం జరిగింది. సుమారు రూ.13 కోట్ల విలువైన ప్రభుత్వ సొమ్మును మిల్లు ఓనర్ మాయం చేశాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే మిల్లులో 2022 ౨25 వరకు నాలుగు సీజన్లు కలిపి నిల్వ ఉన్న వరి ధాన్యం పక్కదారి పట్టిందన్న సమాచారం తెలుసుకున్న హైదరాబాద్ విజిలెన్స్ ఆఫీసర్లు డీఎం ,డీఎస్ఓ ,డీటీల తో కలిసి ఈ నెల 22న రాత్రి సమయంలో మిల్లుపై దాడులు చేశారు. రైస్ మిల్లులో నాలుగు సీజన్లలో సేకరించిన వరి ధాన్యం మొత్తం 10,74,300 బస్తాలు ఉండాల్సిన వరి ధాన్యం స్టాక్ లెక్కలు వేయగా కేవలం 70,362బస్తాలు ఉన్నట్టు తేలింది.అంటే 10,3654 బస్తాలు తక్కువగా వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ నెల 23న పంచనామా చేసి రిపోర్ట్ ను డీఎం,డీటీ జేసీ తో ఇన్షియల్ వేయించి ఫైల్ ను డీఎస్ ఓకు ఇచ్చామని, ఘటనపై అధికారులు మిల్ ఓనర్ ను ప్రశ్నించారు.రబీ సీజన్ లో ఎక్సెస్ పోయిందని.వర్షా కాలంలో పెద్ద మొత్తంలో పాడయి పోయిందని షార్టేజ్ మొత్తాన్ని భరిస్తానని రూ.10 లక్షలు చెల్లించాడు.మిగిలిన డబ్బులను 3 రోజుల్లో చెల్లించాలని ఆఫీసర్లు మిల్లు ఓనర్ కు ఆదేశించారు.గడువు ముగిశాక నోటీస్ లు ఇచ్చి మిల్లు ఓనర్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలిపారు.

## వీధి కుక్కల సంరక్షణపై అవగాహన

### బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని



**హైదరాబాద్ జనవరి 25 (నిఘా న్యూస్):** వీధి కుక్కల పట్ల ప్రేమను పెంపొందించడంతో పాటు, వాటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడమే తమ సంస్థ లక్ష్యం అని బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని అన్నారు. ఈ మేరకు శనివారం దోమల్‌గూడలోని చైతన్య విద్యాలయంలో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మార్స్ పెట్‌కేర్ సంయుక్తంగా నిర్వహించిన 'లవ్ మైఇండీ డాగ్ షో' మూడవ ఎడిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెంపుడు జంతువుల సంక్షేమానికి తమ కంపెనీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ షోలో యంగ్, వైజ్ ఇండీ, గ్రేట్ ఇండీ వంటి విభాగాలలో పోటీలు జరిగాయి. విజేతలకు మార్స్ పెట్‌కేర్ ఇండియా ఎండీ సలీల్ మూర్తితో కలసి అమల బహుమతులు అందజేశారు. పోటీలతో పాటు, పెంపుడు జంతువుల సంరక్షణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలతో పాటు పశువైద్య సలహాలు అందించారు. వందలాది మంది వీధి కుక్కల ప్రేమికులు తమ ఇంటి కుక్కలతో పాల్గొన్నారు.

# హథిరాంజీ మఠం కూల్చి వేతను అడ్డుకుంటాం

### హథిరాంజీ మఠం సముదాయంలోని వ్యాపారస్తులు, కూటమి నేతల హెచ్చరిక



**తిరుపతి, జనవరి 25 (నిఘా న్యూస్):** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో మణిహారంగా గాంధీ రోడ్డులో ఉన్న హథి రాంజీ మఠంను కూల్చివేయకుండా ప్రాణా లను సైతం ఫణంగా పెట్టి అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాలు హెచ్చరించారు. శనివారం తిరుపతి నగర 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహ ఆధ్వర్యంలో గాంధీ రోడ్డు లోని హథిరాంజీ మఠం దుకాణదారులు, లీజుదారులతో కలిసి కూటమి నేతలు, కార్పొరేటర్లు మఠాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 300మంది దుకాణ దారులు గాంధీ రోడ్డులో హథిరాంజీ మఠం దుకాణాలను లీజుకు తీసుకుని నెల నెల అద్దె చెల్లిస్తూ వివిధ వ్యాపారాలను చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు. అయితే కొంతమంది స్వార్థ ప్రయోజనాలు కోసం పురాతనమైన మఠాన్ని కూల్చివేయాలని కుట్రలు చేయడం దారుణ మన్నారు. మఠం భవనాలను కూల్చి వేయడం ద్వారా కోట్ల రూపాయల విలువైన కలప దర్వాజాలు కొట్టేయాలన్న కుట్ర ఉందన్నారు. టీటీడీ ఏర్పడకు ముందు స్వామి హథిరామ్ బావాజీ స్వామివారి నిర్వహణ బాధ్యతలు చేపట్టేవారని తెలిపారు.

స్వయానా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బావాజీతో పాచికలు ఆడిన విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు. తిరుపతి సంస్కృతికి దర్ప ణంగా నిలుస్తున్న మఠం భవనాన్ని కూల్చడాన్ని స్థానికులుగా తాము వ్యతిరేకిస్తున్నామని హెచ్చరించారు. గతంలో ఎస్‌వి హై స్కూల్ పాఠశాల ఆవరణంలో ఉన్న తరగతులను మరోచోటికి తరలించి నేడు తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంగా వాడుకోవడం లేదా అని ప్రశ్నించారు. మరో వందేళ్లయిన తిరుపతి గాంధీ రోడ్డు లోని హథి రాంజీమఠం భవనాలను మరమ్మత్తులు చేసి సాంస్కృతిక కట్టడంగా అలాగే ఉంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నగర వాతావరణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో చెరిపి వేశారని విమర్శించారు. ఇకపై అధికారులు మఠాన్ని పరిరక్షించి భవనాలను భావితరాలకు అందిం చాలని కోరారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భవనాలను, మఠాన్ని, వ్యాపారులను, కాపాడు కుంటామని తెలిపారు. అవసరమైతే వ్యాపారులే చందాలు వేసుకొని మఠం భవ నాన్ని ఆధునికరించు కుంటామని తెలిపారు. హథిరాంజీ మఠం వ్యాపారాలను బెదిరించే దోరణంతో కొంతమంది వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు. మఠం వ్యాపారుల జోలికొస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర,నరేంద్ర, కూటమి నేతలు పాతకం వెంకటేష్, ఆముదాల తులసీరామ్, లీజు దారులు కుమార్, శీను, ఆలీ, కోదండ, దుర్గ, చిన్ని, సాదిక్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com